జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com


శుక్రవారం | 6-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 120 పేజీలు: 8 వెల : రూ.7

# సమసమాజ నిర్దేశకుడు.. ఉపాధ్యాయుడు

* ఉపాధ్యాయునిపైనే.. దేశభవిష్యత్
* సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర
* పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
* ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం
* ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

**శ్రీకాకుళం, సెప్టెంబర్5 (వార్త):** సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం-2024 కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయనగరం జిల్లా పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం శాసనసభ సభ్యులు గొండు శంకర్, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు దాసు నాయుడు, అరవల రవితో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ నాలో ఉన్న ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడానికి ఉపాధ్యాయులే కారణమన్నారు. దేశ భవిష్యత్ ఉపాధ్యాయులపైనే ఆధారపడివుందన్నారు. చదువుతో పాటు క్రీడలు, తదితర రంగాలపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని చెప్పారు. మాతృభాష తెలుగుకు ప్రాధాన్యతనిస్తూ ఇతర భాషలపై పట్టు సాధించాలన్నారు. పాఠశాలను మనం దేవాలయంగా మన సమాజం భావిస్తుందని తెలిపారు. సభాధ్యక్షులు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మట్టిని మలచి ఒక విగ్రహం చేసినట్లు పిల్లలను ఉత్తమ విద్యను అందించి వారు ఉన్నత స్థానానికి చేరుకునేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ఒక టీచర్ కారణంగా నేను ఈ స్థాయికి వచ్చానన్నారు. విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజ నిర్దేశకుడని చెప్పారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాణంలో గురువు పాత్ర కీలకమన్నారు. ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్ ఈశ్వరరావు మాట్లాడుతూ గురువులేని సమాజం లేదన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య మాట్లాడుతూ సర్వేపల్లి బాటలో ఉపాధ్యాయులు ముందుకుసాగాలని కోరారు. డా.నీరజా సుబ్రమణ్యం ఆధ్వర్యంలో విద్యార్థినులు పలు నృత్యరూపకాలు ప్రదర్శించారు. అనంతరం 78 మంది ఉపాధ్యాయులకు దుశ్శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్‌గా ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



**శ్రీకాకుళం, సెప్టెంబరు 5(వార్త):** శ్రీకాకుళం కార్పొరేషన్ కమిషనర్‌గా పీవీవీడీ ప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం జోన్-4 కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న విజయనగరానికి చెందిన ప్రసాద్‌ను శ్రీకాకుళం నగరపాలక కమిషనర్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ శ్రీకాకుళంలో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు అరసవల్లి వెళ్లి సూర్యనారాయణస్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

## సైబర్ నేరగాడి ఉచ్చులో ఉపాధ్యాయుడు

### మూడు గంటల వ్యవధిలో రూ.1.90 లక్షల దోపిడీ

**పలాస, సెప్టెంబరు 5 (వార్త):** కాశీబుగ్గకు చెందిన ఓ ఉపాధ్యాయుడు సైబర్ నేరగాళ్ల బారిన పడి రూ.1.90 లక్షలు పోగొట్టుకున్న ఉదయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. కాశీబుగ్గకు చెందిన ఉపాధ్యాయుడికి గురువారం ఉదయం ఓ ఫోన్ వచ్చింది. మేం పోలీసులమని, భువనేశ్వర్‌లో ఇంజినీరింగ్ చదువుతున్న మీ కుమారుడితో మరో ఇద్దరు డ్రగ్స్ కేసులో దొరికాడని, అరెస్టు చేశామని చెప్పారు. కొంత మొత్తం ఇస్తే కేసు నుంచి తప్పిస్తామని నమ్మబలకడంతో కుమారుడిపై ప్రేమతో ఉపాధ్యాయుడు సరేనన్నాడు. అతని మాటలు నమ్మి మూడు గంటల వ్యవధిలో రూ.1.90 లక్షలు పంపించాడు. మరో రూ.50 వేలు పంపాలని సైబర్ నేరగాళ్లు డిమాండ్ చేశారు. జరిగిన విషయం చెప్పి అప్పుకోసం తోటి ఉపాధ్యాయుడిని అడిగాడు. ఆ తర్వాత అనుమానం వచ్చి ఆ నంబర్‌కు ఫోన్ చేసి ప్రశ్నించడం, అటు నుంచి సరైన సమాధానం రాకపోవడంతో మోసపోయామని తెలుసుకుని సైబర్ క్రైం పోలీసులకు బాధిత ఉపాధ్యాయుడు ఫిర్యాదు చేశాడు.



# మల్టీ మోడల్ రైల్వేస్టేషన్‌గా.. హరిశ్చంద్రపురం

* శబరిమలకు ప్రత్యేక రైలు నడపాలి
* సూపర్ ఫాస్ట్ రైళ్లకు ఇచ్ఛాపురంలో హాల్ట్ ఇవ్వండి
* రైల్వే అధికారులతో సమీక్షలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 5 (వార్త):** అమృత భారత్ స్టేషన్ల పథకంలో భాగంగా జిల్లాలోని శ్రీకాకుళం రోడ్డు (ఆమదాలవలస) రైల్వే స్టేషన్, పలాస, నౌపాడ, ఇచ్ఛాపురం స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖపట్నం వాల్తేర్ డివిజన్ డిఆర్ఎం సౌర ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులతో ఆయన తన క్యాంపు కార్యాలయం విజయ నిలయంలో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వాల్తేర్ డివిజన్లో శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన పలు పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో టాయిలెట్లు, అవసరమైన లిఫ్టు , పరిశుభ్రత, స్థానిక ఉత్పత్తుల కోసం కియోస్క్‌లు, మెరుగైన ప్రయాణీకుల సమాచార వ్యవస్థలు,దివ్యాంగులకు సౌకర్యాలు తదితర అంశాలను గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారికి సమీపంలో ఉన్న హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్‌ను మల్టీ మోడల్ స్టేషన్ గా చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా కేంద్ర మంత్రి శ్రద్ధ చూపించారు. అలాగే జిల్లాకు సంబంధించిన మిగతా స్టేషన్లో మౌలిక సదుపాయాల పైన స్టేషన్ల వారీగా త్రాగునీరు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, వీధి దీపాలు, బెంచీలు వంటి సౌకర్యాల కల్పనపై చర్చించారు. లెవెల్ క్రాసింగ్ సమస్యలు తీర్చేలాగా అండర్ పాసులు నిర్మించాలని, వర్షాకాలంలో వాటిలో నీరు నిల్వ ఉండకుండా వాటిపైన పైకప్పు వేసేలా చర్యలు తీసుకోమని చెప్పారు. జిల్లాలో ప్రయాణిస్తున్న పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లకు శ్రీకాకుళం, పలాస స్టేషన్లో హాల్ట్ కల్పించాలని కోరారు. ముఖ్యంగా భువనేశ్వర్ రామేశ్వర్ ఎక్స్ప్రెస్ కు శ్రీకాకుళం రోడ్డులో, యశ్వంతపూర్ హౌరా కు ఇచ్ఛాపురంలో స్టాప్ సౌకర్యం కల్పించాలన్నారు. శబరిమల భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైలు నడపమని కోరారు. గుణుపూర్ నౌపడ రైల్వే లైన్ లో ఉన్న పాతపట్నం, టెక్కలి స్టేషన్ అభివృద్ధి పనుల గురించి చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## విద్యుత్ సరఫరా నిలిపివేత

మెళియాపుట్టి, సెప్టెంబరు 5 (వార్త) : పాతపట్నం నుంచి మెళియాపుట్టి 33 కేవీ లైన్, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వహణ పనుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని డీఈ తెలిపారు. మెళియాపుట్టి, చాపర, వసుంధర, జగన్నాథపురం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి, విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## నేడు మట్టి విగ్రహాల పంపిణీ

పలాస, సెప్టెంబరు 5(వార్త): పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పాతజాతీయ రహదారిలో, కాశీబుగ్గ బంకేశ్వరి మాత ఆలయం వద్ద (రైల్వేస్టేషన్ ఎదురుగా) శుక్రవారం ఉదయం పర్యావరణ రహిత మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. సుమారు పదివేల వరకు ప్రసాద కిట్లతో కలిపి పంపిణీ చేస్తామని అమ్మ ఆశ్రమ అధిపతి రామానంద స్వామి తెలిపారు. పరిసర ప్రాంత భక్తులు ప్రజలు ఈ మట్టి వినాయక విగ్రహాలను ప్రసాద కిట్లను స్వీకరించాలని ఆయన కోరారు.

### మట్టి విగ్రహాల పంపిణీ



పలాస, సెప్టెంబరు 5(వార్త): కాశీబుగ్గ బంకేశ్వరి ఆలయం వద్ద గురువారం ఎమ్మెల్యే గౌతు శిరీష మట్టి వినాయకుల, పూజా సామగ్రి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దామని సూచించారు. కార్యక్రమంలో వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, బడ్డ నాగరాజు సప్ప నవీన్, గాలి కృష్ణారావు, గురుడు సూర్యనారాయణ, దువ్వాడ హేమ బాబు చౌదరి, గొళ్ల చంద్రరావు, దువ్వాడ శ్రీకాంత్, జోగ మల్లి, డొక్కరి శంకర్, కె.నర్సింహులు, రాంబాబు, చక్రధర్, బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### 'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

నరసన్నపేట: పర్యావరణ పరి రక్షణకు అందరూ కృషి చేయాలని జిల్లా శిష్టకరణ సంఘ ప్రధాన కార్యదర్శి సదాశివుని కృష్ణ అన్నారు. నరసన్నపేటలో గురువారం ఇంటింటికీ మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేశారు. సుమారు 500 మట్టి వినాయక ప్రతిమలు అందజేశారు.

ఈ సందర్భంగా మట్టి వినాయకులనే ఉపయోగించాలని అవగాహన కల్పించారు.




# మట్టి ప్రతిమలనే పూజిద్దాం

■ పర్యావరణ పరిరక్షించాలని పిలుపు ■ వాడవాడలా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**పాతపట్నం:** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో తెంబూరు వై జంక్షన్ నందు గురువారం సాయంత్రం మట్టి వినాయక బొమ్మలు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు బోయిన పార్వ తీశం, ఉపాధ్యక్షుడు నందన శ్రీను, సెక్రటరీ కోట్ని. తేజేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ ఎం.బుజ్జి, ట్రెజరర్ పి.తరుణ్‌కుమార్, బోయిన చంద్ర మౌళి, వివిధ గ్రామాల వైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గ్లో సంస్థ ఆధ్వర్యంలో..

**పలాస:** రాష్ట్ర మాజీ మంత్రి గౌతు శివాజీ, ఎమ్మెల్యే శిరీష కలిసి గురువారం వినాయక చవితి వ్రత పుస్తకాలతో పాటు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. గ్లో సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

కార్యక్రమంలో వజ్జ బాబురావు, లొడగల కామేశ్వం^రావు, గాలి కృష్ణ, గురిటి సూర్యనారా యణ, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, అంబటి కృష్ణమూర్తి, సవర రాంబాబు, దడియాల నర్సింగులు, జోగ మల్లి, మల్లా శ్రీను, గోవింద పాపారావు, కుమార్‌రాజు, కుమ్మరి ఆత్మారావు, బూర్లె రాజు, అనిల్‌శర్మ, పెంట ఉదయశంకర్, మౌళి పాల్గొన్నారు.



## ఆకాశాన్నంటిన ధరలు



నరసన్నపేట, సెప్టెంబరు5(వార్త): వినాయక చవితి సందర్భంగా.. పండ్లు, పూలు, పూజా సామగ్రి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. నరసన్నపేటలోని మార్కెట్‌లో వినాయక చవితి వస్తు సామగ్రి కొనుగోలుకు నియోజకవర్గ నలు మూలల నుంచి వచ్చి వినియోగదారులు వస్తారు. ఇదే అదనుగా వ్యాపారులు ధరలు పెంచేశారు. ఈ రెండు రోజులు అధికారులు దృష్టి పెట్టి, ధరల నియంత్రణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## మాకివలస పీహెచ్‌సీ తనిఖీ

నరసన్నపేట, సెప్టెంబరు5(వార్త): మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీకాంత్ గురువారం తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరుపట్టిక, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల దస్త్రాలను పరిశీలించారు. జాతీయ కుష్ఠు నిర్మూలన, జాతీయ క్షయ నివారణ, జాతీయ ఎయిడ్స్ నివారణ కార్యక్రమాల తీరుతెన్నులను వైద్యాధికారి డా.శిరీష, డా.విజయకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.





## నరసన్నపేట మార్కెట్లో పారిశుధ్య పనులు

నరసన్నపేట, సెప్టెంబరు5(వార్త): నరసన్నపేటలోని కూరగాయలు, చేపల మార్కెట్ వద్ద పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నామని పంచాయతీ ఈవో ద్రాక్షాయిని తెలిపారు. ఇటీవల మురుగుతో నిండిపోయిందంటూ స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీంతో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపడుతున్నామన్నారు.

## మోడల్ స్కూల్ కమిటీ సమావేశం

పోలాకి, సెప్టెంబరు5(వార్త): ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ కమిటీతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశామని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలిపారు. గురువారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో భాగంగా స్థానిక మోడల్ స్కూల్ లో ఉన్న మౌలిక వసతులపై చర్చించామన్నారు. భవన మరమ్మతులు, మౌలిక వసతులకు వచ్చిన నిధుల మేరకు చేపట్టామని తెలిపారు. ఎక్కడైనా ఎటువంటి లోటుపాట్లు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.





## మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా భవాని

జలుమూరు, సెప్టెంబరు5(వార్త): జలుమూరు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా బగ్గు భవానీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జలుమూరు ఎంఎంఎస (మహిళా సమైక్య అధ్యక్షురాలు) కార్యాలయంలో గురువారం ఎన్నికలు నిర్వహించారు. కోశాధికారిగా భైరి ఇందిర, ఉపాధ్యక్షురాలిగా వాన సావిత్రి, కార్యదర్శిగా బుడుమూరు హైమావతి ఎన్నికైనట్లు ఏపీఎం తివిటినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు భవానీ మాట్లాడుతూ మహిళా సమాఖ్య అభివృద్ధికి అందరి సహకారంతో కలిసి పని చేస్తామన్నారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యం

నరసన్నపేట, సెప్టెంబరు5(వార్త): ఉర్లాం గ్రామంలోని పీహెచ్‌సీ వద్ద సర్పంచ్ జల్లు చంద్రమౌళి ఆధ్వ ర్యంలో గురువారం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉర్లాం వైద్యాధి కారిణి సుజాత, సూపర్‌వైజర్లు నిర్మల, హేమలత, పీహెచ్‌సీ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## విద్యార్థులకు పెన్నులు, పుస్తకాల పంపిణీ

మందస, సెప్టెంబరు 5 (వార్త): మందస ఎస్సీ వీధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా కమిటీ చైర్మన్ పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు మోహిని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దిలీప్ కుమార్ పాణిగ్రాహి, దున్న హరికృష్ణ, బమ్మిడి మహేశ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేస్తున్న నాయకులు




జలుమూరు, సెప్టెంబరు 5(వార్త): జలుమూరులోని ఏవీకే కల్యాణ మండపంలో నిర్వహించిన గురు పూజోత్సవంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉత్తమస్థానం ఉపాధ్యాయులదే అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి, మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, ఉపాధ్యాయులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కరవంజ గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్, కాలేజ్‌లో ఉపాధ్యాయ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల మొక్కలను విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి నాటారు. కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ జనసేన నాయకులు యాబాజి చంద్రశేఖర్, రుక్కు శ్రీరామమూర్తి, హేమసుందర్, జలుమూరు మండల జన సైనికులు రోహిత్, మన్మథరావు, అప్పన్న, సూర్య, కూర్మారావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.




మందస, సెప్టెంబరు 5 (వార్త): విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, ముందుకు సాగాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. మందస మండలంలోని భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురం సమీపంలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో బోధన సామగ్రి, సైన్స్ ప్రయోగశాల పరికరాల ప్రారంభోత్సానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీటిని బాపట్ల జిల్లా గోరంట్ల దాసయ్య, శేషారత్నం జ్ఞాపకార్థం వారి కుమారుడు వాసు బాబు సమకూర్చారు. ఈ సందర్భంగా శిరీషా మాట్లాడుతూ ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయులందరికీ టీచర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భైరిసారంగపురంలో సర్వేపల్లి విగ్రహావిష్కరణ చేశారు. సిద్ధిగాంలో రేషన్ డిపోను ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, డిప్యూటీ తహసీల్దార్ మద్దిల కృష్ణమూర్తి, గురుకులం ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, దాసరి తాతారావు, రట్టి లింగరాజు, దుంకురు తిరుపతి, కుప్పిలి వెంకటరావు, రాజాన మహేశ్, లబ్బ రుద్రయ్య, ఎం.నవీన్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

# భవిష్యత్‌కు మార్గదర్శి గురువు


**ఘనంగా గురు పూజోత్సవం**

**అలరించిన చిన్నారుల వేషధారణలు**

**సందడిగా పాఠశాలలు**

పాతపట్నం, సెప్టెంబరు 5 (వార్త): సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా స్థానిక విక్టరీ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిపారు. సర్వేపల్లి చిత్రపటానికి పూజాదికాలు నిర్వహించి ప్రిన్సిపాల్ శంకరనారాయణ మాట్లాడారు. మనల్ని సమున్నత స్థానంలో మనల్ని నిలబెట్టేందుకు నిరంతరం కష్టపడే గురువు రుణం ఎప్పటికీ తీర్చుకోలేమన్నారు. కరస్పాండెంట్ తారకేశ్వరరావు మాట్లాడుతూ గురువుని భగవంతునితో సమంగా పూజించాలని హితవు పలికారు. సెక్రటరీ అప్పారావు మాట్లాడుతూ ప్రాథమిక దశలో గురువు నేర్పే పాఠమే భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం..ఉపాధ్యాయుల్ని, సిబ్బందిని సత్కరించింది.

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని తెంబూరు జిల్లా పరిషత్ స్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని విద్యా కమిటీ వైస్ చైర్మన్ సందపు సుదర్శన రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కాకర్ల నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ పేడాడ మన్మథరావు, సర్పంచ్ బెనియ వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాథం, కాకర్ల మల్లేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





**సారవకోట:** పూర్వజన్మ సుకృతంతోనే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టగలమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సారవకోట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఘనంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు.

## జిల్లా ఉత్తమ సీఆర్‌ఎంటీకి సత్కారం

**జలుమూరు:** జిల్లాలో ఉత్తమ సీఆర్‌ఎంటీగా ఎంపికైన సీహెచ్ రవికుమార్‌ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. గురువారం గురుపూజోత్సవం సందర్భంగా జలుమూరు మండలంలోని లింగాలవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉంగటి అప్పల సూర్యనారాయణ మాట్లాడుతూ రవి ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.





**సారవకోట:** సారవకోట మహాత్మాగాంధీ స్మారక గ్రంథాలయంలో గురువారం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంత్యుత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు జె.కె.ఎస్. పట్నాయక్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ డి.సాయమ్మ, ప్రైవేట్ ఉపాధ్యాయుడు ఋష్యశృంగు ఢిల్లేశ్వరరావు, గ్రంథాలయ అసిస్టెంట్ ఆర్.దుర్గాప్రసాద్, ఎం.సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పిరమిడ్ ప్రదర్శన

సారవకోట: సారవకోట ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. కేజీబీవీ పాఠశాల విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన ఆకట్టుకుంది.





**జలుమూరు:** జలుమూరు మండలం అల్లాడపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అప్పారావును స్థానిక గ్రామస్తులు సత్కరించారు. గురువారం జరిగిన గురుపూజోత్సవంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ కళ్యాణం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గురువులని సత్కరించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు.

## రైతులకు సాగునీరు అందించారు

పలాస, సెప్టెంబరు 5(వార్త): చిన బాడాం రైతులకు సాగునీరు అందింది. దీంతో వారు సంతోషంగా ఉన్నారు. ప్రతి చేనుకు నీరు అందించినందుకు కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన చిన్న బాడాం గ్రామానికి చెందిన రైతులు పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గౌతు శిరీషను మర్యాదపూర్వకంగా కలిశారు. కృతజ్ఞతలు తెలియజేశారు.



# ‘సంక్షేమాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం’

పాతపట్నం, సెప్టెంబరు 5(వార్త): ప్రజా సంక్షేమాన్ని నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వం గాలికి వదిలేసిందని పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆరోపించారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఎన్నో మాయ మాటలు చెప్పి సూపర్ సిక్స్ పథకాలతో వారిని మభ్యపెట్టి, ఆశ కల్పించి తీరా అధికారం చేపట్టాక ఏ ఒక్క పథకాన్ని అమలు చేయని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని ఆమె విమర్శించారు. ఎంతోమంది పేద ప్రజలు, అష్ట కష్టాలు అనుభవిస్తున్నారని అన్నారు. తన హయాంలో పట్ట నియోజకవర్గానికి మొత్తం సుమారు 3000 కోట్ల రూపాయలను అందించానన్నారు. ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకు వచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత జగనన్నకే దక్కిందని అన్నారు. మహోన్నత లక్ష్యంతో జననేత జగనన్న మహిళా సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ దిశ చట్టాన్ని తీసుకు వచ్చారని, మహిళల సంరక్షణకు సకాలంలో సేవలు అందించే విధంగా మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రతిరోజు మహిళలపై ఎన్నో దాడులు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం మినిస్టర్ అనిత ఈ వైఫల్యాలకు కారకులన్నారు. మహిళల సంరక్షణయే తమ లక్ష్యంగా మహిళలకు రక్షణ కవచం ఏర్పాటు చేయాలని, మహిళా సంక్షేమ తమ సంకల్పంగా ప్రభుత్వ పాలన కొనసాగించాలని ఒక ఆడ బిడ్డగా, ఆడబిడ్డల తల్లిగా ఈ కూటమి ప్రభుత్వానికి రెడ్డి శాంతి సూచించారు.



## పలాస మేనేజర్‌గా పూడి రవిబాబు

పలాస, సెప్టెంబరు 5(వార్త): పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం మేనేజర్ గా పూడి రవిబాబు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయన నర్సీపట్నం మున్సిపాలిటీనుంచి బదిలీపై పలాస వచ్చారు.



## అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు



నరసన్నపేట, సెప్టెంబరు 5(వార్త ): బొరిగివలస గ్రామానికి ఆనుకొని ఉన్న అక్రమణ కట్టడాల గుర్చి నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి బలగ ప్రవీణ్‌కుమార్ నరసన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఆయన వెంట జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి యోగ హరి, ముద్దాడ శ్రీను, జితేంద్ర, ధనంజయ్ ఉన్నారు.

# అప్పయ్యదొరకు నివాళులర్పించిన శిరీష, సీదిరి

పలాస, సెప్టెంబరు 5(వార్త): మాజీ ఎంపీ హనుమంతు అప్పయ్యదొర వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే గౌతు శిరీష అప్పయ్య దొర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వజ్జ బాబూరావు, హనుమంతు మురళి, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, దువ్వాడ హేమబాబు చౌదరి, గొళ్ల చంద్రరావు, డొక్కరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.





మాజీ ఎంపీ హనుమంతు అప్పయ్యదొర వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వడిశ బాలకృష్ణ, మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు, హనుమంతు వెంకటరావు పాల్గొన్నారు.

## పూడిలంకపై తప్పుడు ప్రచారం నమ్మకండి



పలాస, సెప్టెంబరు 5(వార్త ):ప్రజా అభివృద్ధి కోసం పాటు పాటు పడుతుంటే .. కొందరు కూటమి సర్కార్‌పై తప్పుడు సంకే తాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలి పారు. పూడిలంక బ్రిడ్జి కోసం ఆ గ్రామం పడుతున్న కష్టాల కోసం ఫొటోలతో సహా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు వివరించారన్నారు. దీనికి ఆయన సానుకూ లంగా స్పందించి అతి త్వరలో ఆ బ్రిడ్జి మంజూరు చేస్తామని తెలిపారన్నారు.

# పారిశుధ్య పనులు మెరుగుపరచండి

మెళియాపుట్టి, సెప్టెంబర్ 5 (వార్త): గ్రామాల్లో పారిశుధ్య పనులపై దృష్టి సారించి, మెరుగుపరచాలని డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వెంకటరమణ ఆదేశించారు. గురువారం ఆయన మెళియాపుట్టిలోని ఉపాధి హామీ కార్యాలయంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనుల్లో మండలం చివరి స్థానంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోరినేషన్ చేయించడంతో పాటు జనరల్ ఫండ్స్ 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి వివరాలను తెలియజేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో చంద్రకుమారి, ఇతర శాఖ అధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఎస్ఐకి అభినందనలు



పాతపట్నం, సెప్టెంబరు 5(వార్త): పాతపట్నం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి.లావణ్యను.. గురువారం టీడీపీ నాయకుడు బి.నారాయణమూర్తి కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి, అభినందనలు తెలిపారు.

## పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

జలుమూరు, సెప్టెంబరు 5(వార్త): పరిశుభ్రమైన వాతావరణంతోనే వ్యాధులు దూరమవుతాయని అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సుజాత తెలిపారు. గురువారం ఎలమంచిలిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు వేడిగా ఉన్న ఆహార వస్తువులను తీసుకోగలిగితే వ్యాధులు దరి చేరవన్నారు. రోగులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు.




# మేలైన యాజమాన్య పద్ధతులతో నాణ్యమైన దిగుబడి



మెళియాపుట్టి, సెప్టెంబర్ 5 (వార్త): వరి పంట సాగులో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు ఉపయోగించి నాణ్యమైన దిగుబడి సాధించేదశగా ముందుకు సాగాలని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల వెంకట మధుబాబు అన్నారు. మండల వ్యవసాయధికారి ఆధ్వర్యంలో గురువారం మండలంలో గల ముకుందాపురం గ్రామంలో జీఏపీ పొలంబడిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ నాణ్యమైన అధిక దిగుబడి సాధించే దిశగా రైతులకు తగు సలహాలు, సూచనలు తెలిపారు. మిత్ర పురుగులు సంరక్షించే విధముగా రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులకు ఫాస్ఫరస్ సాల్యుబులైజింగ్ బ్యాక్టీరియా జీవన ఎరువును వాడుకునే విధానాన్ని రైతులకు చూపించారు. రైతుకి కంది విత్తనాలు ఇచ్చి పొలం గట్లపైన నాటించారు. రైతులకు పంట కాలంలో సరైన యాజమాన్యం పద్ధతులు పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు, వీఏఏలు ఝాన్సీ, నరేంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నారాయణరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**నరసన్నపేట:** వరి సాగులో భాగంగా యాజమాన్య పద్ధతులను రైతులు పాటించాలని వ్యవసాయ అధికారిని సునీ త తెలిపారు. నరసన్నపేట మండలం గోపాలపెంట గ్రామంలో గురువారం రైతులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను పొంచి ఉన్న సందర్భంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

**శ్రీకాకుళం, సెప్టెంబరు 5 (వార్త):** మట్టి గణపతినే పూజిద్దాం, పర్యావరణాన్ని రక్షిద్దామని వ్యాపారవేత్తలు అంధవరపు సంతోష్, నటుకుల మోహన్, సత్యనారాయణలు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని జీటీ రోడ్డులోగల ఎస్.ఎస్ జ్యూలర్స్ ఆధ్వర్యంలో గురువారం మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రసాయనాలు, రంగులతో చేసిన విగ్రహాలను వాడటం మంచిది కాదన్నారు. కార్యక్రమంలో ఎస్.ఎస్ జ్యూలర్స్ బ్రదర్స్ సత్యనారాయణ, శ్రీను, సురేష్, ధనలక్ష్మి, స్థానికులు, పాల్గొన్నారు.

# ఉత్తమ స్థానం ఉపాధ్యాయునిదే

* డైరెక్టర్ ప్రొఫెసర్ కెవీజీడి బాలాజీ
* ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**శ్రీకాకుళం/ఎచ్చెర్ల, సెప్టెంబర్ 5 (వార్త):** భగవంతునికి కన్నా ఉత్తమ స్థానం గురువుదే అని డైరెక్టర్ ప్రొఫెసర్ కెవీజీడి బాలాజీ అన్నారు. గురువారం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ముందుగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాలలు వేసి ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని డైరెక్టర్ ప్రొఫెసర్ కెవీజీడి బాలాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతీ గురువు మట్టిని మలచి ఒక విగ్రహం చేసినట్లు పిల్లలను ఉత్తమ విద్యను అందించి వారు ఉన్నత స్థానానికి చేర్చే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లో బోధనా సిబ్బంది ఆధ్వర్యంలో, జెమ్స్, కమలా హాస్పిటల్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో వర్సిటీ పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ అకడమిక్స్ మోహన కృష్ణ చౌదరి, ఆర్జియుకేటి డాక్టర్ అరుణ బాలాజీ, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ రవి, వైద్య బృందం ఈ.ఎన్.టీ నిపుణులు డా.రామకృష్ణరావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డా.శాంతిలత, జనరల్ సర్జరీ నిపుణులు డా. సతీష్ బోధనా, బోధనేతర సిబ్బంది, సహాయమిత్ర వాలంటీర్స్ పాల్గొన్నారు.

## గురువులకు వందనం



**పలాస, సెప్టెంబర్ 5 (వార్త):** జన జాగృతి సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు డాక్టర్ కుమార్ నాయక్ అధ్యక్షతన పలాస లైన్స్ క్లబ్ ఆవరణలో ఉత్తమ ఉపాధ్యాయులు ఎస్.సత్యనారాయణ, ఆర్.దుర్యోధన, ఎం.గణపతి, టి .వై. రెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బి.కాళిదాసు, కోశాధికారి బత్తిని బాలకృష్ణ వర్మ, లైన్స్ క్లబ్ జెడ్.సి. రోణంకి హేమాచలం, అధ్యక్షుడు హెచ్.వై.దొర, టి. మాధవరావు, ఎన్.అప్పారావు, విద్యార్థిని విద్యార్థులు, జనజాగృతి సభ్యులు పాల్గొన్నారు.

### లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

పలాస కాశీబుగ్గ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ హాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఐదుగురు విశ్రాంత ఉపాధ్యాయులను, 10 మంది వివిధ స్కూల్స్‌లో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులను సత్కరించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు, పెన్, మెరిట్ సర్టిఫికెట్‌లను లయన్ శారదా రాజేష్‌ల సౌజన్యంతో లయన్స్ క్లబ్ ద్వారా అందజేశారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే వెంకట లక్ష్మీ, ఉపాధ్యాయులు మధు పాల్గొన్నారు.




## 104 వాహనంలో నాగుపాము



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 5 (వార్త):** సంతబొమ్మాళి నుంచి మేఘవరం వెళ్తున్న 104 వాహనంలో నాగుపాము కనిపించింది. దీంతో వాహన సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ఈ వాహనం సంతబొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రతిరోజు పార్కింగ్‌లో ఉంచుతారు. అయితే ఎప్పటిలాగే సంతబొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉంచిన 104 వాహనం బోరుభద్ర ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో మేఘవరంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమానికి వెళ్ళే క్రమంలో మార్గమధ్యలో టెంకూరు గ్రామ సమీ పంలో వాహనంలో నాగుపాము కనిపించడంతో హుటాహుటిన వాహనము ఆపి స్థానికుల సహాయంతో నాగుపామును హతమార్చారు.

# వినాయక చవితి ఉత్సవాలకు 1302 దరఖాస్తులు

* కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 5 (వార్త):** జిల్లాలో గణపతి నవరాత్రుల ఉత్సవాలకు సింగిల్ విండో ద్వారా అనుమతుల కోసం ఇప్పటి వరకూ 1302 దరఖాస్తులు వచ్చినట్టు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం సాయంత్రం జరిగిన వినాయక చవితి ఉత్సవాల అనుమతులు, ముందస్తు చర్యలు, నిమజ్జనం ఏర్పాట్లపై పలాస, టెక్కలి, శ్రీకాకుళం ఆర్డీవోలు, డీఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలని పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ శాఖ రూపొందించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. వినాయక చవితి పండుగను అత్యంత జాగ్రత్తగా నిర్వహించే క్రమంలో మునిసిపల్, మండల స్థాయిలో అనుబంధ శాఖలు, అధికారులతో కమిటీ ఏర్పాటు చేసుకుని క్షేత్రస్థాయిలో తనిఖీలు పూర్తి చేసి, నిబంధనలు మేరకు వెంటనే అనుమతులు ఇవ్వాలన్నారు. అధికారులు పేర్కొన్న ప్రాంతాల్లోనే విగ్రహాల నిమజ్జనం చేపట్టాలని, ఉత్సవాల నిర్వాహకులు సహకరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా పంచాయతీ అధికారి తగిన భద్రతా చర్యల పర్యవేక్షణ చేపట్టాల్సి ఉందన్నారు. డీఎస్పీలు కూడా వ్యక్తిగత పర్యవేక్షణ ద్వారా రూట్ మ్యాప్ లను సిద్ధం చేసి నిమజ్జనం వివరాలను వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలగకుండా, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ అప్పారావు, ఆర్డీవోలు సిహెచ్ రంగయ్య, సుదర్శన దొర, భరత్ నాయక్, డీఎస్పీలు సిహెచ్. వివేకానంద, శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, డీపీవో ఆర్.వెంకట్ రామన్, జిల్లా ఫైర్ ఆఫీసర్ మోహనరావు, ఆయా మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు.

### టూరిజం అభివృద్ధికి కృషి

జిల్లాలోని పర్యాటక కేంద్రాలు, ప్రముఖ ఆలయాలను కలుపుతూ కళింగ టెంపుల్ సర్క్యూట్ టూరిజంను అభివృద్ధి చేయాలని, అందుకు తగ్గ ప్రతిపాదనలతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల ప్రగతిపై సంబంధిత శాఖలతో కలెక్టర్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆయన సమీక్ష నిర్వహించారు. కేంద్ర పర్యాటక శాఖ ప్రసాదం (తీర్థయాత్ర పునరుజ్జీవనం, స్పిరిచ్యువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్) పథకంలో కళింగ టెంపుల్ సర్క్యూట్ టూరిజం ఎంపిక అయ్యేలా, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారం తీసుకుని స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో కేంద్రం నిధులు రాబట్టేందుకు కృషి చేద్దామన్నారు. తొలి దశలో అరసవెల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం లాంటి దేవాలయాలను కలుపుతూ పుణ్య క్షేత్రాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. గనగళ్ళవానిపేటలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్న కాటేజీలు, వాటర్ స్పోర్ట్స్ పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకుని, రెండు నెలల్లో పనిని పూర్తి చేయాలని చెప్పారు. సాగరమాల ప్రాజెక్టులో భాగంగా కళింగ పట్నం బీచ్, పీజీ పేట మధ్య ప్యాసింజర్ జెట్టి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ ప్రాజెక్టు సంబంధించిన అన్ని వివరాలతో పర్యాటకశాఖ ఎండికి ప్రతిపాదనలు వెంటనే పంపాలని ఆదేశించారు. కళింగపట్నం బీచ్‌లో గ్రోయిన్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని అన్నారు. సమావేశంలో ఏపీటీడీసీ ఈఈ కే.రమణ, ఏఈఈ పి.మదన్ మోహన్, డిటిఓ ఎన్.నారాయణరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ పి. సుగుణాకర రావు, నీటిపారుదల శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్ రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బి. ప్రసాద్ పట్నాయక్, శ్రీకూర్మం ఈవో గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.




## ర్యాగింగ్ చేస్తే కెరీర్ క్లోజ్

**శ్రీకాకుళం లీగల్, సెప్టెంబర్ 5 (వార్త):** రాగోలులోని జెమ్స్ కళాశాలలో గురువారం యాంటీ ర్యాగింగ్ యాక్ట్‌పైన న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ కార్య దర్శి సన్యాసి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడడం వల్ల వారి జీవితాలు నాశనమవుతాయన్నారు. ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని తెలిపారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. బాగా చదివి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ప్యానెల్ అడ్వకేట్ జి.ఇందిర ప్రసాద్, కళాశాల వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొయ్యలకు ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారం



**పలాస, సెప్టెంబర్5 (వార్త):** బ్రాహ్మణతర్లా హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావుకు, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. గురువారం శ్రీకాకుళం లోని బాపూజీ కళామందిరంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎం.పి. కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ పుండర్కర్ నుంచి పుర స్కారం అందుకున్నారు. బ్రాహ్మణతర్లా గ్రామం లోనే పుట్టి, అదే స్కూల్ లో చదివి, అక్కడే పనిచేస్తూ అవార్డు అందుకోవడం పట్ల పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎస్వీ. రమణారావు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## మున్సిపాలిటీ మేనేజర్‌గా పూడి రవి

**పలాస, సెప్టెంబర్5 (వార్త):** పలాస కాశీబుగ్గ పురపాలక కార్యాలయంలో గత రెండు సంవత్సరాల నుంచి ఖాళీ గా ఉన్న మేనేజర్ పోస్టు లో పూడి రవిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుకి పూడి రవిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

## నేడు మీకోసం రద్దు

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబర్ 5(వార్త):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) వినతుల స్వీకరణ కార్యక్రమం కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించడం లేదని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి తెలిపారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో అత్యవసరమైన విధి నిర్వహణలో ఎస్పీ పాల్గొన్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని రద్దు చేశారు. దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే శుక్రవారం తిరిగి పలాసలో ఈ కార్యక్రమం ఉంటుందని ఎస్పీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వినాయక చవితి ప్రశాంతంగా నిర్వహించుకోండి

**హిరమండలం, సెప్టెంబరు 5 (వార్త):** వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ బి.వెంకటరమణ సూచించారు. గురువారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లు, నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వినాయక విగ్రహాల ఎత్తు పరిమితికి మించి ఏర్పాటు చేయకూడదని, నిమజ్జనం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. డీజేలు కాకుండా సాంస్కృతిక, స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలు చేపట్టాలని, వాటి వలన ఐక్యమత్యం చాటుకోవడం జరుగుతుందన్నారు. వినాయకుడ్ని ఏర్పాట్లలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని,ఆన్‌లైన్‌ల ద్వారా దరఖాస్తులు చేసుకుని నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలు పొందాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్, ఆర్అండ్‌బి, తదితర శాఖ అధికారులు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి రాజేంద్రప్రసాద్, ఎంపీడీఓ బి.శైలజ పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం




## రోడ్డుపై చెత్త వేస్తే చర్యలు తప్పవు

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 5 (వార్త):** గ్రామాల్లో రోడ్లపై ఎవరైనా చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలో బోరుభద్రలో వ్యాపారులు తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చాలా గ్రామాల్లో ఇష్టానుసారంగా రోడ్లపై చెత్త,చెదారం వేయడం వల్ల పారిశుద్ధ్యం లోపించి అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రేవ లీల, ఈవోపీఆర్డీ గోపాలరావు, సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధికి ఆర్థిక సాయం

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 5(వార్త):** విజయవాడ వరద ముంపు బాధితులకు తనవంతుగా రూ. పది వేల ఆర్థిక సహాయాన్ని అదపాక గ్రామం రైతు కిలారి రామకృష్ణ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకు, అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న చిరుకూరు వెంకట్రావు ఐదువేల రూపాయలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు గురువారం చెక్కు రూపంలో అందజేశారు. సర్వం కోల్పోయి వీధిన పడిన వారిని ఆదుకునేందుకు తన వంతుగా సీఎం సహాయ నిధికి ఈ మొత్తాన్ని విరాళంగా ఇస్తున్నట్లు వారు వ్యక్తం చేశారు.







## సంఘాలు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మెలగాలి

**ఆమదాలవలస, సెప్టెంబరు5(వార్త):** మహిళా సంఘాలు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మెలగాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి కోరారు. బుధవారం మండల సమాఖ్య కార్యాలయం పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్న ఆశయముతో ప్రభుత్వం ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్ పేరుతో సంఘాలలో గల మహిళలకు వ్యక్తిగతంగా అందిస్తున్న రుణాలను సద్వినియోగపరుచుకొని ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సంఘం తమ పొదుపు నిల్వలను ఇంటర్నల్ లెండింగ్ చేసుకొని తరువాత మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం గ్రామ సంఘాల ద్వారా శ్రీనిధి రుణాలు వినియోగించుకోవాలన్నారు. ఏ.పి.ఎం. పైడి కూర్మా రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వినియోగించుకొని ప్రతి మహిళ తమ పిల్లలను చదివించుకోవడంతోపాటు, కుటుంబ ఆదాయాన్ని మెరుగుపరుచుకునే ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు వేణమ్మ, రేణుక, అకౌంటెంట్ రోజా తోపాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## తైక్వాండో మాస్టర్‌గా కొమర భాస్కర్

**శ్రీకాకుళం స్పోర్ట్స్, సెప్టెంబరు 5 (వార్త):** ఆత్మరక్షణ విద్య తైక్వాండోలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొమర భాస్కరరావు మాస్టర్ గా అర్హత సాధించారు. ఈనెల 21 నుంచి 26వ తేదీ వరకు జార?ండ్ రాష్ట్రంలోని రాంచీలోగల కేల్గాం స్టేడియంలో 112వ అంతర్జాతీయ తైక్వాండో మాస్టర్ కోర్స్, 62వ పూండాన్ ఎగ్జామినర్ కోర్స్ నిర్వహించారు. ఈ కోర్సుకు ప్రపంచ తైక్వాండో హెడ్ క్వార్టర్స్ ఆఫీసర్, చీఫ్ ఆఫ్ వరల్డ్ తైక్వాండో అకాడమీ మాస్టర్ జైవన్ కాంగ్, తైక్వాండో మాస్టర్స్ యూనియన్ గ్రాండ్ మాస్టర్ వ్యవస్థాపక అధ్య క్షుడు హాంగ్ కిట్లు హాజరయ్యారు. వారి పర్యవేక్షణలో జరిగిన కోర్సులో జిల్లాకు చెందిన తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ మాస్టర్, హెూమ్ డాన్ ఎగ్జా మినర్గా అర్హత సాధించడం విశేషం. జిల్లా నుంచి తైక్వాండో మాస్టార్ గా ఎంపికైన మొట్టమొదటి జిల్లా వాసిగా గుర్తింపు పొందారు.




### మార్షల్ ఆర్ట్స్‌లో 35ఏళ్లుగా సేవలు

జిల్లాలో 35 ఏళ్లగా మార్షల్ ఆర్ట్స్ లో లో సుదీర్ఘంగా సేవలు అందిస్తూ వేలాది మందిని తీర్చిద్దిన ఘన చరిత్రను సొంతం చేసుకున్నారు కొమర భాస్కర్. ఈయన తైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తునే.. న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా సేవలు అందిస్తున్నారు. అంతర్జాతీయ టైక్వాండో మాస్టర్ కోర్స్ సంపూర్ణంగా చేయడం సంతోషంగా ఉందని భాస్కర్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

### అభినందనల వెల్లువ

జిల్లా నుంచి తైక్వాండో మాస్టార్ గా కొమర భాస్కర్ అర్హత సాధించడం పట్ల సర్వత్రా అభినందనలు వ్యక్తమౌతున్నాయి. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.సాంబమూర్తి, సలహాదారు పి.సుందరరావు, పీఈటీ సంఘ అధ్యక్షుడు ఎంవీ రమణ, డీ.ఎస్.డీ.ఓ డాక్టర్ శ్రీధర్ రావు, రెడ్డి శివకుమార్, తారక్, సంఘ ప్రతినిధులు, కోచ్లు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుడు మార్గదర్శి

**ఇచ్చాపురం, సెప్టెంబర్5 (వార్త):** ఉపాధ్యాయుడు సమాజానికి మార్గ దర్శి అని సిఐ ఎమ్.చిన్ననాయుడు అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినో త్సవ వేడుకలు సందర్భంగా రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణలో రిటైర్డు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రూరల్ ఎస్ ఐ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అర్ జే కళ్యాణ మండపంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు ,ఎంపీపీ బోర పుష్ప ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు . జ్ఞాన భారతి స్కూల్లో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ జోహార్ ఖాన్ పాల్గొన్నారు. శాంతినికేతన్ స్కూల్ లో చైర్మన్ దక్కాత కృష్ణ మూర్తి రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. డిగ్రీ కాలేజి లో ప్రిన్సిపాల్ రోబిన్ పాడీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.




## గురువులు.. సమ సమాజ నిర్మాతలు

**సంతబొమ్మాళి, సెప్టెంబరు 5 (వార్త):** గురువులు నమ సమాజ నిర్మాతలని పేడాడ విద్యాసంస్థల అధినేత డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు అన్నారు. సమాజంలో ప్రజల అవసరాల్ని తెలుసుకొని అందుకు అనుగుణమైన విద్యాబోధనకు ప్రభుత్వాలు సంకల్పిస్తే దాన్ని సాకారం చేసేవాడే ఉపాధ్యాయుడని ఆయన స్పష్టం చేశారు. నౌపడ ఆర్ఎస్ దరి పేడాడ విద్యాసంస్థల ఆవరణలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గురువుని గుర్తించిన సమాజాన్ని ప్రపంచం నాగరిక మైనదిగా భావిస్తుందని, దేశంలో గురువుల్ని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడం ప్రభుత్వ బాధ్యతని పేడాడ స్పష్టం చేశారు .విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాల్ని మాత్రమే కాక మంచి క్రమశిక్షణయుతమైన ప్రవర్తనను కూడా అలవర్చుకోవాలని ఆయన హితోపలికారు . గొప్ప గురువు, మంచి మిత్రుడు ప్రతి ఒక్కరి జీవితంలో చివరివరకు తోడుంటారని ఆయన గుర్తు చేశారు.నేటి సమాజంలో గురువుల గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సమావేశాన్ని రంజింపచేసాయి. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల అధ్యాపకుల్ని యజమాన్యం ఘనంగా సత్కరించగా, విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వరరావును అధ్యాపకులు,విద్యార్థులు ఘనంగా సన్మానించారు.పీ.బీ దేవి బి.ఈడి కళాశాల ప్రిన్సిపల్ వానపల్లి భోగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రణవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె రుక్మాంగదర రావు, శ్రీవిద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామపాత్రుని రామారావు ,ప్రణవి దూరవిద్య విభాగం ఇంచార్జ్ సునీల్ కుమార్, ఎం .అప్పన్న, బి .కుమారి ,స్రవంతి , హేమారావ్, రాజన్న, పి. సూర్యనారాయణ , దీర్ఘాసి వెంకట్రావు, టి .వినాయకరావు ,మరియు ఎన్. ఎస్ .యు. ఐ జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, విద్యార్థి నాయకులు దుర్గాప్రసాద్ ,నిరుద్యోగ పోరాట సమితి నాయకుడు తలసముద్రం సూర్యం , అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


**బూర్జ, సెప్టెంబరు 5 (వార్త):** సమసమాజ స్థాపన ఉపాధ్యాయునికే సాధ్యమని బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు పేర్కొన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఓ.వి.పేట మోడెల్ స్కూల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఈ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. సర్వేపల్లి రాధాక్రిష్ణ జాతి గర్వించదగ్గ మహానుభావుడి అన్నారు. రష్యా – భారత్ దేశాల మధ్య సంబంధాలు మెరుగుకు ఆరోజుల్లో ఆయన చేసిన కృషి అద్భుతమన్నారు.



గురువు జ్యోతివంటి వారన్నారు. ఒక్క జ్యోతీతో ఎన్నో జ్యోతులను వెలిగించవచ్చునని, అలా వెలిగించిన జ్యోతులే ఈనాడు ప్రపంచాన్ని కాపాడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు ను సత్కరించారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల ఉపాధ్యాయ సిబ్బంది ఆయన అభినందించారు. స్థానిక సర్పంచి మెట్ట అమ్మాజమ్మ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే దేవుళ్ళు ఉపాధ్యాయులని కొనియాడారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని, తద్వారా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### సర్వేపల్లి విగ్రహావిష్కరణ

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని ఆమదాలవలస పట్టణంలో, సరుబుజ్జిలి, చిగురువలస లలో డా.సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహ విగ్రహాలను ఎమ్మెల్యే కూన రవికుమార్, ఆముదాలవలస జనసేన పార్టీ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు ఆవిష్కరించారు.



## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**హిరమండలం, సెప్టెంబరు 5(వార్త):** సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు మామిడి గోవిందరావు సూచించారు.ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ ఎంజిఆర్ మాట్లాడుతూ దేశంలో ఒక వ్యక్తి శక్తిగా మార్చే శక్తి ఒక్క ఉపాధ్యాయుడికే దక్కిందన్నార.తొలుతగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఒ కె.రాంబాబు,తహశిల్దార్ బి.వెంకటరమణ,ఎంపీడీఒ బి.శైలజ, ఎంపీపీ తూలుగు మేనక, మండల ప్రత్యేక ఆహ్వానితుడు, విద్యావేత్త తూలుగు తిరుపతిరావు మాస్టారు,తెదేపా నాయ కులు ఉన్నారు. అలాగే మండలంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టి.కేశవ రావుతో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి విద్యార్దులు ఘనంగా సన్మానించారు. అలాగే పెద్దకోరాడ భరత్ నగర్ ప్రేమసాయి వృద్ధాశ్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఎ.వసంతరావు, ఎన్.శ్రీనివాసరావు, కె.సింహాచలంలకు వృద్ధాశ్రమ కమిటీ అధ్యక్షుడు అంధవరపు అబ్బాయి, గౌరవ అధ్యక్షుడు అంధవరపు వెంకట సురేష్, మేజర్ పంచాయతీ ఈఒ వి.శ్రీరామచంద్రమూర్తిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జోనల్ కన్వీనర్ బెహరా సురేష్ (చంటి మాస్టారు ),ఆశ్రమ కో ఆర్డినేటర్ సాయిబాబా, జోశ్యుల గోవిందశర్మ,తదితరులు ఉన్నారు. అలాగే సన్‌స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.




### ఘనంగా టీచర్స్ డే

**ఎల్ఎన్‌పేట, సెప్టెంబరు 5 (వార్త):** విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించేవారు గురువులని, సమాజంలో సమాజ స్థాపన ఒక్క ఉపాధ్యాయునికే సాధ్యమని మండల విద్యాశాఖాధికారులు మణికుమార్, చంద్రమౌళి అన్నారు. గురువారం ఎల్ ఎన్ పేట జంక్షన్లో లలిత భువనేశ్వర్ ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిపి రెడ్డి జ్యోతిలక్ష్మి, జడ్పిటిసి కిలారి త్రినాధులు, ఎంపిటిసి శిమ్మ మోహన రావు, మాజీ ఎంపీపీ ప్రతినిధి ఒమ్మి ఆనందరావు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు శివ్వాల కిషోర్, సర్పంచులు రెడ్డి రామారావు, వెలమల గోవిందరావు, మాజీ జెడ్పిటిసి శివ్వాల తేజేశ్వరరావు, పొన్నాన రామక్రిష్ణ మాస్టారు పాల్గొన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413